అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు



రామేశ్వరం వద్ద బస్సు యాత్ర ప్రతినిధులకు స్వాగతం పలుకుతున్న డ్వాక్రా మహిళలు



తటస్థుల సమావేశానికి హాజరైన వారు



బైక్ ర్యాలీలో యువకులు

ప్రొద్దుటూరు : ప్రజల మధ్య అసమానతలు తొలగించేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరులో శనివారం నిర్వహించిన సామాజిక సాధికార యాత్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక వైవీఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం తటస్థులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ భర్తక్ష మందే మరణిస్తున్నా వైద్యం చేయించుకోలేని రోజులను గత ప్రభుత్వ హయాంలో మనం చూశామన్నారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి ఆర్థిక, ఆరోగ్య భద్రత కల్పించారన్నారు. ధనిక, పేద, వర్గ విభేదాలు లేకుండా పద్మశాలీ వర్గీయురాలు భీమునిపల్లి లక్ష్మీదేవిని మున్సిపల్ చైర్ పర్సన్‌గా, జింకా విజయలక్ష్మిని పద్మశాలీ కార్పొరేషన్ చైర్ పర్సన్‌గా, ఖాజాను మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎంపిక చేశారన్నారు. గడిచిన నాలుగున్నరేళ్లలో సంక్షేమ పథకాల రూపంలో రూ.1314 కోట్లు మంజూరైందని, మరో రూ.650 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. రూ.150 కోట్లతో అమృత్ నీటి పథకం, రూ.50 కోట్లతో మార్కెట్, రూ.53 కోట్లతో పెన్నానదిపై వంతెన, రూ.5 కోట్లతో బస్టాండు, రూ.160 కోట్లతో వైఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాలలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. 24 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చామని చెప్పారు.

ఎవరెవరు పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీఅంజద్‌బాషా, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి, మాజీ ఎంపీ బుట్టా రేణుక, టీటీడీ పాలకమండలి సభ్యుడు సిద్దవటం యానాదయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, కడప నగర మేయర్ కె.సురేష్‌బాబు, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ జి.శారద, మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, ఎంపీపీ సానబోయిన శేఖర్‌యాదవ్, నియోజకవర్గ పరిశీలకుడు పోలా శ్రీనివాసులురెడ్డి, బీసీ కార్పొరేషన్ల డైరెక్టర్లు ఉప్పర మురళి, చొడం రవిచంద్ర, ఉమామహేశ్వరి, రాగా నాగలక్ష్మి, నరసింహారావు, బండారు లక్ష్మీదేవి, సూర్యనారాయణ, తొగటవీర క్షత్రియ సేవా సంఘం గౌరవాధ్యక్షుడు బండారు రఘురామయ్య, అరసం జిల్లా అధ్యక్షుడు నాగులాపు విజయసారథి, పట్టుపోగుల పుల్లయ్య, అవ్వారు తాండవ కృష్ణ, కడప రామిశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

బైక్, ట్రాక్టర్లతో ర్యాలీ

వేలాదిగా ట్రాక్టర్లు, మోటారు సైకిళ్లతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రామేశ్వరం బైపాస్ రోడ్డులోని వైవీఆర్ ఫంక్షన్ హాల్ వద్ద నుంచి రామేశ్వరం, వన్‌టౌన్ సర్కిల్, విజయకుమార్ థియేటర్, రాజీవ్ సర్కిల్ మీదుగా ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా యువకులు, మహిళలు, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు ర్యాలీలో పాల్గొన్నారు. జగన్ ప్రభుత్వం వర్ధిల్లాలి, రాచమల్లు జిందాబాద్ అంటూ ప్లకార్డులను పట్టుకుని నినాదాలు చేశారు. దాదాపు కిలోమీటరు వరకు పట్టణంలోని రోడ్లపై ర్యాలీ కనిపించింది.

● మైనార్టీలతో మాటామంతి



వన్ టౌన్ సర్కిల్ వద్ద ముస్లిం మైనారిటీలతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ఎమ్మెల్యే, తదితరులు

ప్రొద్దుటూరు : ముస్లిం మైనారిటీలంతా జగన్ ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ అన్నారు. సామాజిక సాధికార యాత్రలో భాగంగా శనివారం స్థానిక వన్‌టౌన్ సర్కిల్‌వద్ద ముస్లిం మైనార్టీలతో మాటామంతీ జరిగింది. ఇంతవరకు ఏ ప్రభుత్వం తమకు ఇంత లబ్ధి చేకూర్చలేదని, సామాజికంగా, రాజకీయంగా జగనన్న ప్రభుత్వంలోనే మేలు జరిగిందని ముస్లిం మైనార్టీలు తెలిపారు. విజయ్‌కుమార్ సర్కిల్‌లో మాజీ ఎంపీ బుట్టా రేణుక, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి విద్యార్థులతో మాట్లాడారు. జగనన్న వసతి దీవెన, విద్యాదీవెన పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో తాము చదువుకుంటున్నామని విద్యార్థులు తెలిపారు. రామేశ్వరం సర్కిల్ వద్ద మెప్మా ఆధ్వర్యంలో వచ్చిన డ్వాక్రా మహిళలతో వారు మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్ డ్వాక్రా రుణాలను మాఫీ చేశారని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

సాధికారిత జరిగింది



వైఎస్సార్‌సీపీ హయాంలో బీసీలకు పూర్తి సాధికారిత జరిగింది. గతంలో తమకు చీరాల ఎంపీ మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం కర్నూలు ఎంపీతోపాటు, అనేక పదవుల్లో మా సామాజిక వర్గం వారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎప్పుడూ లేని విధంగా ప్రొద్దుటూరు అభివృద్ధి చెందుతోంది.

– వద్ది నరసింహులు, అఖిల భారత పద్మశాలీయ సంఘం ప్రతినిధి, ప్రొద్దుటూరు

సమస్యపై వెంటనే స్పందించారు



ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి దృష్టికి జిల్లా కోర్టు భవనాల నిర్మాణాల విషయం తీసుకెళ్లాను. ఆయన వెంటనే భవనాల అభివృద్ధి గురించి సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చించారు. చాలా రోజులుగా ఉన్న సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు.

– ఆబీద్ హుసేన్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ప్రొద్దుటూరు

పరిపాలన వికేంద్రీకరణ బాగు



ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పరిపాలన వికేంద్రీకరణ చేపట్టింది. సచివాలయ వ్యవస్థ ద్వారా వృద్ధులకు పింఛన్లు ఇంటి వద్దనే అందుతున్నాయి. గతంలో అరకొరగా ఇవ్వగా.. ఇపుడు అర్హత ఉన్నవారందరికీ ఇస్తున్నారు. పారిశ్రామిక అభివృద్ధికి కృషిచేయాలి.

– పల్లా శేషయ్య, ఏపీ స్టేట్ టెక్స్‌టైల్స్ ఫెడరేషన్ ప్రతినిధి

ఎవరెవరు.. ఏమన్నారంటే

లాయర్లకు రూ.5 వేలు ఇచ్చారు



రాష్ట్రంలో అర్హత కలిగిన జూనియర్ లాయర్లు అందరికీ స్టైఫండ్‌గా నెలకు రూ.5 వేలు ఇచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే. ఏ ప్రభుత్వం ఇప్పటి వరకు కనీసం ఇలాంటి ఆలోచన చేయలేదు.

– బి.రమేష్‌బాబు, న్యాయవాది, ప్రొద్దుటూరు

బీసీలకు న్యాయం జరిగింది



వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే బీసీలకు న్యాయం జరిగింది. గతంలో బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుని వదిలేశారు. ప్రభుత్వం 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి 39 ఉప కులాలు గుర్తించింది.

– జింకా విజయలక్ష్మి, పద్మశాలీ కార్పొరేషన్ చైర్ పర్సన్

ఆరోగ్య సురక్ష గొప్ప కార్యక్రమం



జగనన్న ఆరోగ్య సురక్ష గొప్ప కార్యక్రమం. కేవలం ఆస్పత్రులకు వెళ్లే వారికే కాక వెళ్లలేని వారికి ఇంటి వద్దే వైద్యం చేస్తున్నారు. సమాజం బాగుండాలంటే అందరూ ఆరోగ్యంగా ఉండాలి.

– ప్రభుత్వ డాక్టర్ సురేష్‌బాబు, ప్రొద్దుటూరు

నేనున్నాను నినాదం నిజమైంది



సీఎం జగన్ తరచూ సభల్లో నేను విన్నాను.. నేనున్నాను అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సమస్యలను గుర్తించి పరిష్కరించడమేగాక.. అన్నమాటను నిజం చేశారు.

– పుట్టి వీరయ్య, దేవాంగ కళ్యాణమండపం గౌరవాధ్యక్షుడు

బీసీలకు ఇన్ని పదవులు రాలేదు



ఏ రోజు బీసీలకు ఇన్ని పదవులు రాలేదు. రాజ్యసభ స్థానాల్లో రెండింటినీ బీసీలకు ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్సీ పదవి అలాగే ఇచ్చారు. మండల పరిషత్, మున్సిపాలిటీల్లోనూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రాధాన్యం కల్పించారు.

– జీవీ సుబ్బయ్య, న్యాయవాది, ప్రొద్దుటూరు

విద్య, వైద్య రంగాల్లో మార్పులు

ప్రభుత్వం విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడంతో ఎందరో పేదలకు మేలు జరిగింది. పలు జబ్బులనుఆరోగ్యశ్రీలో చేర్చడంతో ఎందరో ప్రజలకు ఊరట కలిగింది.

– కె.మహబూబ్‌బాషా, అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్, ప్రొద్దుటూరు

క్లుప్తంగా

దత్తాత్రేయస్వామికి పూజలు



అన్నదాన కార్యక్రమంలో భక్తులు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శివాలయం వీధిలోని విశ్వంభర దత్తాత్రేయస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు చేశారు. పాద వల్లభ సేవా సంఘం ఆధ్వర్యంలో మూలవిరాట్, అనఘాదేవి ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకం, అర్చన చేసి ప్రత్యేకంగా అలంకరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పంట నమోదుపై గ్రామసభలు

గోపవరం : పంట నమోదుతో రైతులకు ఉపయోగం ఉంటుందని వ్యవసాయాధికారి అరవిందనాయక్ తెలిపారు. మండలంలోని బేతాయపల్లె, గోపవరం, కాలువపల్లె ఆర్బీకేల పరిధిలో పంట నమోదుపై గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ పంట నమోదు చేయించుకోకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు అందవన్నారు. ఏయే పంటలు, ఎంత విస్తీర్ణంలో సాగు చేశారనే వివరాల జాబితా ఆర్బీకేలో ప్రదర్శిస్తామన్నారు.

కన్వీనర్ నియామకం



రమణాచారి

పోరుమామిళ్ల : ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం జిల్లా కన్వీనర్‌గా పోరుమామిళ్లకు చెందిన నారోజు రమణాచారిని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి నియమించారు. నియామక పత్రం అందుకున్న అనంతరం రమణాచారి మాట్లాడుతూ చేతివృత్తులకు చెందిన 18 రకాల కులాల వారికి సహాయం అందించే అవకాశం కలిగిందన్నారు. అర్హులకు బ్యాంకు రుణాలు, పరికరాలు అందిస్తామన్నారు.

దర్గా నిర్మాణానికి ప్రతిపాదనలు

చాపాడు : మండలంలోని ఖాదర్‌పల్లెలో రూ.5 లక్షలతో బాబా ఫకృద్దీన్ దర్గా నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు పంచాయతీరాజ్ డీఈఈ మల్లేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి నివేదిక పంపుతామని, నిధులు మంజూరు కాగానే దర్గా నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఈశ్వరయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు బాషా, జైనుల్లా, మాబూ బాషా, తదితరులు పాల్గొన్నారు.

పూరి గుడిసె దగ్ధం



కాలిపోయిన పూరిగుడిసె

అట్లూరు : మండలంలోని లింగాలకుంట ఎస్సీ కాలనీలో పూరి గుడిసె దగ్ధమైంది. కాలనీకి చెందిన వెంకటేష్, భార్య, పిల్లలతో శుక్రవారం ఆరుబయట నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి ఉన్నపళంగా గుడిసెలో మంటలు చెలరేగాయి. స్థానికులు వచ్చి ఆర్పేలోగా కాలిపోయింది. ఇంటికి రేకులు వేయించుకోవాలని దాచుకున్న నగదు కాలిపోయిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

లోకాయుక్తలో ఫిర్యాదు

మైదుకూరు : మైదుకూరులో దేవాలయ భూములను కాపాడాలని లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్టు లింగాలదిన్నె మాజీ సర్పంచి చొక్కం రమేష్ పేర్కొన్నారు. స్థానిక నంద్యాల రోడ్డులోని సర్వే నంబర్లు 1845/1, 1845/2లోని 10.20 ఎకరాల భూమి దేవాదాయశాఖకు చెందినదని తెలిపారు. వెంటనే విచారణ జరిపి దేవాలయ భూమిగా తేలితే ఆ శాఖకు అప్పగించాలని లోకాయుక్తను కోరినట్లు రమేష్ తెలిపారు.

సంక్షేమమే గెలిపిస్తుంది

బ్రహ్మంగారిమఠం: ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికల్లో 175 స్థానాల్లో వైఎస్సార్ సీపీని గెలిపిస్తాయని రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ వీర ప్రతాప్‌రెడ్డి తెలిపారు. బ్రహ్మంగారిమఠంలో స్వామిని దర్శించుకున్న అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులకు నిద్రపట్టక పోవడంతో రకరకాల జిమ్మిక్కులు పడుతున్నారన్నారు. రవి, ఈశ్వరాచారి, తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

మైదుకూరు : విద్యుత్తు సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా విద్యుత్తు శాఖ ఎస్‌ఈ ఎస్.రమణ హెచ్చరించారు. మైదుకూరు సబ్ డివిజన్‌లోని మైదుకూరు, వనిపెంట, ఖాజీపేట సబ్ స్టేషన్లను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్ఈ రమణ మాట్లాడుతూ మైదుకూరు సబ్ డివిజన్‌లో విద్యుత్తు అంతరాయం అధికంగా ఉందని, తగ్గించకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వలసలను నివారించాలి

మైదుకూరు: ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు జిల్లా వాసులు ప్రజలు వలస పోకుండా నివారించాలని సీపీఐ నాయకులు శ్రీరాములు, ఏవీ.శివరాం, షావలి, శ్రీనివాసులు కోరారు. మైదుకూరు మున్సిపాలిటీ, మండలంలోని సచివాలయాల్లో సీపీఐ నాయకులు అధికారులకు శనివారం వినతి పత్రాలు సమర్పించారు.

అర్హులకు గృహాలు మంజూరుచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ రమణమ్మ

అట్లూరు : గ్రామాల్లో అర్హులకు పక్కా గృహాలు మంజూరుచేయాలని మండల అధ్యక్షురాలు బిజివేముల రమణమ్మ సూచించారు. బద్వేల్ పట్టణంలోని ఎన్‌జీవో హోంలో ఎంపీడీఓ నూర్జహాన్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె అధికారులతో సమీక్షించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధి పథకం ద్వారా పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ వంకెల చిన్నపోలిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బుట్టి నరసింహారెడ్డి, గంగసాని చిన్నసుబ్బారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్‌బాషా, వెంకటేశ్వరరెడ్డి, బిజివేముల రామసుబ్బారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్య సేవలు



వృద్ధుడికి వివరాలు తెలుపుతున్న నాగార్జునరెడ్డి

పోరుమామిళ్ల : బలహీన వర్గాల ఇంటి వద్దే వైద్య సేవలందించేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష పథకం అమలు చేస్తున్నారని పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దమ్మన్నపల్లె సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామన్నారు. అనంతరం సేవలందిస్తున్న వైద్య సిబ్బందిని అభినందించారు. అంగన్‌వాడీ ఆహార స్టాల్ను పరిశీలించారు. శనివారం 306 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి జేకే(ఓబన్న), స్పెషలాఫీసర్ చంద్రశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే డాక్టర్ సుధ



మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

అట్లూరు : బద్వేల్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ సుధ, పురపాలక చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక మున్సిపల్ భవనంలో కమిషనర్ కృష్ణారెడ్డి అధ్యక్షతన శనివారం సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ పంచాయితీ నుంచి మున్సిపాలిటీగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రకటించగా, ఆయన తనయుడు అభివృద్ధి పనులకు కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నారన్నారు. సమీపంలోని కుంటలో ఏడెకరాల స్థలం కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారని, అందులో ముస్లిం కమ్యూనిటీ భవనం నిర్మించాలని తలపెట్టామన్నారు. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డితో కలిసి డీకేటీ భూములపై సీఎంకు విన్నవిస్తామన్నారు. ఇప్పటికే 14 వేల దరఖాస్తులు రిజిస్ట్రేషన్ కోసం వచ్చాయని, త్వరలో మున్సిపాలిటీ వాసుల కల నెరవేర బోతోందని చెప్పారు. ఈ సమావేశంలో అడా చైర్మన్ శింగసాని గురుమోహన్ మున్సిపల్ వైస్ చైర్మన్లు సాయికృష్ణ, గోపాలస్వామి పాల్గొన్నారు.

వర్గాలకతీతంగా సంక్షేమ పథకాలు

కాశినాయన : కుల, మత వర్గాలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మండలంలోని చెన్నవరంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఇంటింటా పర్యటించి పథకాలు అందుతున్నాయని అని అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ సచివాలయ, వాలంటరీ వ్యవస్థ ఏర్పాటుచేసి గ్రామాల్లోనే సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారలన్నారు. ఆదిత్యరెడ్డి, హనుమంతరెడ్డి, నాగిరెడ్డి, గురివిరెడ్డి, తహసీల్దారు రామచంద్రుడు, సిబ్బంది పాల్గొన్నారు.

పార్కు నిర్మాణానికి నిధులు మంజూరు

అట్లూరు : బద్వేల్ సుందీకరణకు చర్యలు చేపడుతున్నామని అడా చైర్మన్ శింగసాని గురుమోహన్ అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధ, పురపాలక చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డితో కలిసి ఆయన చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో అక్రమ లేఅవుట్లకు జరిమానా విధంచగా రూ.6 కోట్లు వచ్చిందన్నారు. తన వంతుగా రూ.2 కోట్లు నిధులు కేటాయించినట్లు తెలిపారు. అంబేడ్కర్ భవనానికి ప్రహరీ కోసం రూ.20 లక్షలు కేటాయిస్తామన్నారు. బద్వేల్‌ను అభివృద్ధి చేస్తామన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి

గోపవరం : బద్వేల్ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయానికి మాలలు కృషి చేయాలని మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాలరవి పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ భవన నిర్మాణానికి అడా ద్వారా రూ.20 లక్షలు మంజూరు చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

వ్యాధులపై అవగాహన

బి.కోడూరు : మండలంలోని కాసానగరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణపై పోరుమామిళ్ల సబ్ యూనిట్ అధికారి టి.నరసింహారెడ్డి శనివారం అవగాహన కల్పించారు. అనంతరం హాస్టల్‌లో ఆహారం తనిఖీ చేశారు. బయటి దోమలు లోపలికి రాకుండా జాగ్రత్తగా ఉండాలని సిబ్బందికి సూచించారు.

లైబ్రరీ ఏర్పాటుచేయాలని వినతి

అట్లూరు : బద్వేల్ పట్టణంలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుచేయాలని డీవైఎఫ్ఐ నాయకులు చిన్ని, హసన్‌బాషా, మస్తాన్ షరీఫ్ తదితరులు మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. చిన్ని మాట్లాడుతూ లైబ్రరీ, పార్కు, క్రీడా మైదానం సమస్యలు పరిష్కరిస్తామని చైర్మన్ హామీ ఇచ్చినట్లు చిన్ని తెలిపారు.

వృద్ధులకు అన్నదానం

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక విజయేశ్వరీ శరణాలయంలోని వృద్ధులకు అల్లుట్ల కొండయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు అల్లుట్ల మల్లికార్జున, అల్లుట్ల శంకర్, విశ్వనాథ్ భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో అల్లుట్ల కొండయ్య పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

గోపవరం : మండలంలోని వల్లెరవారి పల్లెలో కొలువైన లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం అభిషేకం, ఇతర పూజలు నిర్వహించారు. స్వామిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం అన్నదానం చేశారు.

నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చు

ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలోని కేంద్రాల వద్ద విద్యుత్తు బిల్లుల చెల్లింపు కేంద్రాలు సెలవు రోజు ఆదివారం యధావిధిగా పనిచేస్తాయని విద్యుత్తు ఈఈ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

కుటుంబరావు జయంతి

ప్రొద్దుటూరు కల్చరల్: కొడవగంటి కుటుంబరావు జయంతి సందర్భంగా స్థానిక శ్రీరాములుపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో కుటుంబరావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కుటుంబరావు తన సాహిత్య విమర్శనాత్మక ధోరణితో సమాజాన్ని మేల్కొలిపారన్నారు. జింకా సుబ్రహ్మణ్యం, ఓబుళరెడ్డి, సుబ్రహ్మణ్య యాదవ్ పాల్గొన్నారు.

ఆరుతడి పంటలకు సాగునీరు

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

చాపాడు : వర్షాభావ పరిస్థితులతో కేసీ కాల్వకు పూర్తి స్థాయిలో నీరివ్వలేని పరిస్థితి ఏర్పడిందని.. ఉన్నతాధికారులతో మాట్లాడి ఆరుతడిపంటలు దక్కించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీ కాల్వ కింద ఆరుతడి పంటలకు నవంబర్ తొలి, చివరి వారంలో సాగునీటిని విడుదల చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రైతుల కోసం రోజూ ఏడు గంటలకు తగ్గకుండా విద్యుత్తు ఇవ్వాలని కోరారు. మండల వ్యాప్తంగా నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, పంచాయతీ నిధులతో అదనంగా బోర్లు వేయించాలని అధికారులకు ఇప్పటికే మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. చిన్నగురువళూరు పాఠశాలలో పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీధర్‌నాయుడు, యామిని, మ్యాగీ, రాధాకృష్ణవేణి, రవిశంకర్, పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.